383) ధన్యాసి

*****************************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు ( ద్వితీయ భాగము - 1000 కీర్తనలు )
*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

*****************************************************************************************************

ప॥ నీవే మాకు దిక్కు నిన్నే తలతుము । కావు మానేర మెంచక కరుణానిధీ ॥

చ॥ నెట్టన సూర్యులోనవెలకొన్న తేజమా । గట్టిగా జంద్రునిలోనికాంతిపుంజమా ।
పుట్టిరక్షించేయజ్ఞపురుషునిప్రకాశమా । వొట్టుక దేవతలలోనుండినశక్తీ ॥

చ॥ సిరులమించినయట్టిజీవులలో ప్రాణమా । గరిమ వేదములలోగలయర్థమా ।
పరమపదమునందు బాదుకొన్నబ్రహ్మమా । చరాచరములలో సర్వాధారమా ॥

చ॥ జగములో వెలసేటిసంసారసుఖమా । నిగిడినమంత్రములనిజమహిమా ।
మిగుల శ్రీవేంకటాద్రిమీదనున్నదైవమా । ముగురువేల్పులలోనిమూలకందమా ॥